

నేటి దర్శిని తెలుగు దిన పత్రిక లో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.




Contact Number
9059328777



రంగారెడ్డి మంగళవారం 10-03-2026 సంపుటి: 01 సంచిక : 265 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Tuesday, 10-03-2026 Volume :01 Issue: 265 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani




## ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రభావం

- కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత
- బెంగళూరులో రెస్టారెంట్ల మూసివేత!
- నేటి నుండి మూసివేస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ


ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావం బెంగళూరులోని రెస్టారెంట్లపై తీవ్రంగా పడింది. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతల కారణంగా ఎల్పీజీ సిలిండర్ల సరఫరా హఠాత్తుగా నిలిచిపోయిందని, దీంతో రేపటి నుంచి నగర వ్యాప్తంగా హోటళ్లను మూసివేస్తామని బెంగళూరు హోటల్స్ అసోసియేషన్ పేర్కొంది. తీవ్ర కమర్షియల్ గ్యాస్ కొరత కారణంగా రేపటి నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను నిర్వహించలేమని ఆ ప్రకటనలో తెలిపింది. గ్యాస్ సరఫరా దాదాపు పూర్తిగా ఆగిపోయిందని, అందుకే తాము ఈ నిర్ణయం తీసుకుంటున్నామని వెల్లడించింది.

-మిగతా 2 లో

## ప్రజాసేవలో ఎప్పుడు
# పోలీసులే ముందు

### సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు

- పజలకు మీరున్నారనే ధైర్యం ఇందుకు కారణం
- నేరాల తీరు మారి..సైబర్ క్రైమ్ పెరిగింది
- నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి
- పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి






హైదరాబాద్, మార్చి 09 (నేటి దర్శిని ప్రతినిధి)

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామో తెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమిలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్–2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు..

-మిగతా 2 లో




## కవితకు మళ్లీ నోటీసులు!

- లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం..
- కవిత సహా 23 మందికి నోటీసులు

న్యూఢిల్లీ మార్చి 09 (నేటి దర్శిని ప్రతినిధి)

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కల్వకుంట్ల కవిత సహా 23 మంది నిందితులకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. రౌస్ అవెన్యూ కోర్టు నిందితులకు ఊరట కలిగిస్తూ ఇటీవల ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణను మార్చి 16వ తేదీకి వాయిదా వేసింది. సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మోహతా వాదనలు వినిపించారు. ఇటీవల ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఈ కేసులో నిందితులుగా ఉన్న ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవితతో పాటు మొత్తం 23 మందిపై సీబీఐ అభియోగాలను డిశ్చార్జ్ చేస్తూ వారికి ఊరట కలిగించడం తెలిసిందే. అయితే ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో నిందితులకు అనుకూలంగా రౌస్ అవెన్యూ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సీబీఐ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.

-మిగతా 2 లో




## బంగ్లాదేశ్‌లో దారుణం

- 16 ఏళ్ల హిందూ బాలుడి హత్య
- ఆటో దొంగతనాన్ని ప్రతిఘటించినందుకు శాంతో కుమార్ సాహా బలి
- ఢాకా-చిట్టగాంగ్ హైవేపై వాహనం కిందకు తోసి చంపిన దుండగులు
- ఫెనీ జిల్లాలో కలకలం: మైనారిటీలపై కొనసాగుతున్న దాడులు
- నిందితుల కోసం సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసుల గాలింపు

న్యూఢిల్లీ

బంగ్లాదేశ్ లో మైనారిటీలు అయిన హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఫెనీ జిల్లా లో ఆటోను దొంగిలించేందుకు యత్నించిన కొందరు దుండగులు.. 16 ఏళ్ల హిందూ బాలుడి ని దారుణంగా హత్య చేశారు. ఢాకా–చిట్టగాంగ్ హైవేపై లాల్‌పోల్ ప్రాంతంలో ఆదివారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుందని అక్కడి మీడియా

-మిగతా 2 లో



## ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా
# మొజ్తాబా ఖమేనీ ఎంపిక

- తండ్రి వారసుడిగా పగ్గాలు చేపట్టనున్న 56 ఏళ్ల మొజ్తాబా
- అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ కీలక నిర్ణయం: వ్యతిరేకత మధ్యే మెజారిటీ మొగ్గు
- లండన్‌లో రూ. 2,500 కోట్ల అక్రమ ఆస్తులు: బయటపడ్డ విలాసవంతమైన జీవితం
- మొజ్తాబా నియామకంపై మండిపడుతున్న అమెరికా, ఇజ్రాయెల్
- కొత్త లీడర్‌ను అంతం చేస్తామన్న ఇజ్రాయెల్ హెచ్చరికలు
- యుద్ధం మరియు అంతర్జాతీయ ఆంక్షల మధ్య ఇరాన్ నాయకత్వ మార్పు

న్యూఢిల్లీ మార్చి 09 (నేటి దర్శిని ప్రతినిధి)

ఇరాన్ తమ దేశ నూతన సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. కొత్త సుప్రీం లీడర్‌గా అయతొల్లా ఖమేనీ తనయుడు మొజ్తాబా ఖమేనీని ఎన్నుకున్నట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. 56 ఏళ్ల అయతొల్లా సయ్యద్ మొజ్తాబా హొస్సేని ఖమేనీ అలియాస్ మొజ్తాబా ఖమేనీ ఇరాన్‌కు మూడో సుప్రీం లీడర్‌గా ఎన్నికయ్యాడు. మొజ్తాబాను ఇరాన్ అసెంబ్లీ నిపుణుల బృందం ఎన్నుకుంది.


-మిగతా 2 లో

## మహారాష్ట్రలో కొత్త త్రీ వీలర్
# ఆటోలు నిషేధం

- రోడ్ల సామర్థ్యం మించడమే కారణమని ప్రకటించిన ప్రభుత్వం
- ముంబైలో రికార్డు స్థాయి ట్రాఫిక్: కిలోమీటరుకు 2,648 ఆటోలు
- వాయు కాలుష్యం, పార్కింగ్ కష్టాలను తగ్గించేందుకే ఈ నిర్ణయం
- ప్రస్తుత ఆటో డ్రైవర్ల ఆదాయం పెంచడమే లక్ష్యం: మంత్రి ప్రతాప్ సర్నాయక్
- మెట్రో, ఎలక్ట్రిక్ బస్సులపైనే ఇక సర్కార్ ఫోకస్

న్యూఢిల్లీ

మూడు చక్రాల ఆటోరిక్షాలపై మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ఆటోరిక్షాలకు అనుమతుల మంజూరును నిలిపివేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ ప్రకటించారు. తాజా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా దీనిపై ప్రకటన చేశారు. రాష్ట్రంలో మూడు చక్రాల ఆటోరిక్షాలు సంతృప్త (గరిష్ఠ) స్థాయికి చేరుకున్నాయని, అందువల్ల నగరాల్లోని రోడ్ల సామర్థ్యాన్ని, పర్యావరణ సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని కొత్త ఆటోలకు అనుమతుల మంజూరును నిలిపివేశామని ప్రభుత్వం తెలిపింది.2025-26 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం మహారాష్ట్రలో 1.3 మిలియన్లు (12.96 లక్షలు) రిజిస్టర్డ్ త్రీ వీలర్ ఆటోలున్నాయి. ముంబై మెట్రో నగరంలోనూ అధికంగా ఆటోలున్నాయి. గరిష్ట స్థాయిని మించిపోయాయి. ముంబైలో సగటున ఒక కిలోమీటర్‌కు 2,648 ఆటోలు రోడ్లపై



-మిగతా 2 లో




## ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

- 99 రోజుల ప్రణాళికలో ఐటీఐలో ఆధునిక కోర్సులు
- కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి

-మిగతా 2 లో

## అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ
# రాజీపడ్డారు

### కుట్ర బయటపడుతుందనే వెనుకడుగు

- దేశ ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది
- సంక్షోభంతో చమురు ధరల పెరుగే అవకాశం
- కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు డిమాండ్




న్యూఢిల్లీ మార్చి 09 (నేటి దర్శిని ప్రతినిధి)

భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆరోపించారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చ జరిగితే ప్రధాని మోదీ అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా రాజీ పడ్డారో బయటపడుతుందని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితులు దేశ ప్రజలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని

-మిగతా 2 లో

## నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

- ఉద్యోగ నోటిఫికేషన్లపై హామీలకు దిక్కేది
- అసెంబ్లీలో అన్ని సమస్యలపైనా నిలదీస్తాం



నిజామాబాద్,మార్చి 09 (నేటి దర్శిని ప్రతినిధి)

ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలిలో కలిసింది. అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అభాసుపాలయ్యింది. రెండున్నరేండ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఎండమావిగా మారాయని మాజీమంత్రి,, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. వీటన్నటిపైనా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంగడతామని అన్నారు. ఉద్యోగాల కల్పన, హామీలను నిలదీస్తామని అన్నారు. అయితే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్దంగా లేదని అర్థం అవుతోందన్నారు. నిరుద్యోగులు రెండున్నరేండ్లుగా కండ్లుకాయలు

-మిగతా 2 లో

## శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

- లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు
- గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు
- నంద్యాల జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు



నంద్యాల, మార్చి 09 (నేటి దర్శిని ప్రతినిధి)

: శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు

-మిగతా 2 లో

## ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం ప్రభావం

(మొదటి తరువాయి)

యుద్ధం నేపథ్యంలో 70 రోజుల వరకు గ్యాస్ సరఫరాకు గ్యాస్ కంపెనీలు హామీ ఇచ్చాయని, కానీ అందుకు విరుద్ధంగా గ్యాస్ సరఫరా చేయడం లేదని ఆ ప్రకటనలో తెలిపింది. అందుకే ఈ నెల 10వ తేదీ నుంచి రెస్టారెంట్లు, హోటళ్లను మూసివేస్తున్నట్లు పేర్కొంది.

## కవితకు మళ్లీ నోటీసులు!

(మొదటి తరువాయి)

కేసు విచారణలో భాగంగా నిందితులపై ఉన్న అభియోగాలను మరింత లోతుగా పరిశీలించాల్సిన అవసరం ఉందని, కింది కోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వాలని సీబీఐ కోరింది. దీనిపై స్పందించిన ఢిల్లీ హైకోర్టు, నిందితులు విచారణకు హాజరు కావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది. ఇటీవల రౌస్ అవెన్యూ కోర్టు లిక్కర్ స్కాం కేసులో కీలక వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు సంస్థలు సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లలోని కొన్ని అంశాలపై స్పష్టత లేదని, సాక్ష్యాధారాల సేకరణలో జాప్యం జరుగుతోందని కోర్టు అభిప్రాయపడింది. కొందరు నిందితులు తమపై ఉన్న కేసులను కొట్టివేయాలని (డిశ్చార్జ్) కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై రౌస్ అవెన్యూ కోర్టు సానుకూలంగా స్పందించింది. కేవలం ఆరోపణలతో కేసు దర్యాప్తు జరిగిందని, తగినన్ని ప్రాథమిక ఆధారాలు లేకుండా నిందితులను ఎక్కువ కాలం జైల్లో ఉంచడం లేదా విచారణను సాగదీయడం సరికాదని కోర్టు పేర్కొంది. ఈ క్రమంలోనే 23 మంది నిందితులపై ఉన్న అభియోగాలను కోర్టు కొట్టివేస్తూ వారి లిక్కర్ పాలసీ కేసు నుంచి విముక్తి కల్పించింది. సీబీఐ ఇప్పుడు ఈ అంశాలన్నింటినీ ఢిల్లీ హైకోర్టులో సవాలు చేస్తోంది. ఆప్ ప్రభుత్వం హయాంలో జరిగిన లిక్కర్ పాలసీ స్కామ్‌లో భారీగా ముడుపులు చేతులు మారాయని, దీని వెనుక ఉన్న 'సౌత్ గ్రూప్', ఇతర రాజకీయ నేతల ప్రమేయాన్ని నిరూపించడానికి మరింత లోతుగా దర్యాప్తు జరగాలని సీబీఐ వాదిస్తోంది. ఈ కేసు తదుపరి విచారణ మార్చి 16కు ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది.

## బంగ్లాదేశ్‌లో దారుణం

(మొదటి తరువాయి)

తెలిపింది.హత్యకు గురైన బాలుడు శాంతో కుమార్ సాహాగా పోలీసులు గుర్తించారు. అక్కడి మీడియా కథనం ప్రకారం.. మియాజీ ఫిల్లింగ్ స్టేషన్ ముందు ఆటోలో ప్రయాణికుడి కోసం శాంతో ఎదురుచూస్తుండగా.. కొందరు దుండగులు అతడిపై దాడిచేసి, ఆటోను లాక్కునే ప్రయత్నం చేశారు. శాంతో వాళ్లను ప్రతిఘటించడంతో హైవే పక్కన ఉన్న కల్వర్టు కిందకి తోసేశారు. అయినా వెంటనే తేరుకుని దొంగలను వెంబడించిన శాంతోను వారు హత్యచేశారు. రోడ్డుపై వేగంగా వస్తున్న వాహనం కిందకి శాంతోను తోసేశారు. దాంతో ఆ వాహనం ఢీకొని బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. రాత్రి వరకు బాలుడి ఆచూకీ లేకపోవడంతో కుటుంబసభ్యులు గాలిస్తుండగా.. తెలిసిన ఆటో డ్రైవర్ ద్వారా సమాచారం అందినట్లు శాంతో బంధువులు తెలిపారు. శాంతో ప్రయాణికులను ఎక్కించుకున్న ప్రాంతంలో సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తే నిందితులను గుర్తించే అవకాశం ఉందని అతడి కుటుంబసభ్యులు చెబుతున్నారు. ఇఫ్తార్ సమయంలో ఉన్న ప్రశాంత వాతావరణాన్ని ఆసరాగా తీసుకుని దుండగులు బాలుడిని టార్గెట్ చేసి, ఆటోను ఎత్తుకెళ్లారని రోపించారు. బంగ్లాదేశ్‌లో కొత్తగా ఏర్పడిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభుత్వ హయాంలోనూ హిందూ వర్గాలపై దాడులు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తతోంది. గతంలో మహమ్మద్ యూనస్ పాలనలోనూ మైనారిటీలపై వరుసదాడులు జరిగాయి.

## మహారాష్ట్రలో కొత్త త్రీ వీలర్ ఆటోలు నిషేధం

(మొదటి తరువాయి)

తిరుగుతున్నట్లు ఆర్టీవో డాటా తేల్చింది. ఇది ఇండియాలోని అన్ని మెట్రో నగరాలకంటే అత్యధికం. ముంబై చుట్టుపక్కల ప్రాంతాల్లోనే 2.5 లక్షల ఆటోలు ఉన్నాయి. దీంతో నగరంలో 'లేన్ టు వెహికల్' స్థాయి మించిపోయింది. పార్కింగ్‌కు కూడా సమస్యలొస్తున్నాయి. ట్రాఫిక్ సమస్య ఎక్కువైంది. పర్యవరణానికి కూడా హాని కలుగుతోంది. ఇప్పటికే ముంబైలో వాయు కాలుష్యం ఎక్కువైంది. ప్రస్తుతం ఏక్యూఐ 170-200 వరకు ఉంది. ఇది అనారోగ్య స్థాయి. సగటున 50-100 వరకు ఉండాలి. సీఎన్‌జీ ఆటోలతో కూడా ఎక్కువ వాయు కాలుష్యం అవుతోంది. ఈ నేపథ్యంలోనే కాలుష్యాన్ని తగ్గించేందుకు ముంబై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మెట్రో కారిడార్ పెంపు, ఎలక్ట్రిక్ బస్సులవైపు దృష్టిసారించింది. అలాగే కొత్త ఆటోలకు అనుమతి నిరాకరించింది. ఈ చర్యల వల్ల ట్రాఫిక్ తగ్గడం, కాలుష్యం తగ్గడంతోపాటు ఆటో రిక్షా నడిపే వారి ఆదాయం కూడా పెరుగుతుంది. అలాగే ఆటోలకు సంబంధించి సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించే వీలుంటుంది. కొత్త ఆటోలు రాకపోవడంతో ఇప్పుడున్న వాటి ద్వారా డ్రైవర్లకు మెరుగైన ఆదాయం లభిస్తుంది.

## నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

(మొదటి తరువాయి)

కాసేలా ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమను నమ్మించి మోసం చేసిందంటూ నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. హామీ మేరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు. ఇదిలావుంటే పోలీస్‌శాఖలో తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని 'పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ' డిమాండ్ చేస్తున్నది. భారీగా నిరసలకు పిలుపునిచ్చింది. భారీ ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఇప్పటికే ఆవిష్కరించింది. వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని, జీవో 46ను రద్దు చేయాలని, లాంగ్‌జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలనే ప్రధాన డిమాండ్లతో నిరసన చేపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ ఉద్యోగార్థులకు అలవిగాని హామీలు ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం కర్ణాటక తరహాలో ఉద్యమిస్తామని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. జనరల్ ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ నిరుద్యోగ జేఏసీ' ఆధ్వర్యంలో 13న నిరుద్యోగ మార్చ్ నిర్వహించనున్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనందున నిరుద్యోగ మార్చ్‌కు భారీగా నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 13న అసెంబ్లీ ముట్టడితోపాటు, టీజీపీఎస్సీని కూడా ముట్టిస్తామని నిరుద్యోగ జేఏసీ నాయకులు ప్రకటించారు. ఏడాదికి ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో, బడ్జెట్ సమావేశాలలోపు అన్నిశాఖల్లో ఉన్న ఖాళీలతో మరో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. 2024 ఆగస్టులో అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితంలా మారిపోయిందని మండిపడ్డారు. ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వస్తాయని ఆశించారని, నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో కోచింగ్ సెంటర్లలోనే సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో డబ్బులు పంపేందుకు కూడా తల్లిదండ్రులు సంకోచిస్తున్నారని, స్వగ్రామాలకు వెళ్తే తలెత్తుకొని తిరిగే పరిస్థితి లేదని నిరుద్యోగులు వాపోతున్నారు.

## ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

(మొదటి తరువాయి)

ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చన్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు.
దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు.



అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేమని గుర్తు చేశారు.రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు.అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి వచ్చిన సిఎంకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

## ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా మొజ్తాబా ఖమేనీ ఎంపిక

(మొదటి తరువాయి)

ఇందులో 88 మంది ఇస్లాం మత గురువులు ఉంటారు. వీరందరూ కలిసి ఆదివారం సమావేశమై కొత్త సుప్రీం లీడర్ కోసం చర్చ జరిపారు. మెజారిటీ సభ్యులు మొజ్తాబా వైపు మొగ్గు చూపారు. కొందరు సభ్యులు వారసత్వ నాయకత్వాన్ని వ్యతిరేకించినప్పటికీ.. మెజారిటీ ఉండటంతో మొజ్తాబానే ఎన్నుకున్నారు. ఒకవైపు ఇరాన్‌పై దాడులు కొనసాగుతున్నా, మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నప్పటికీ కొత్త లీడర్ ఎంపికను ఇరాన్ పూర్తి చేసింది. అతడు, ఎప్పటినుంచి బాధ్యతలు స్వీకరిస్తారో తెలియరాలేదు. మొజ్తాబాకు విదేశాల్లో భారీగా ఆస్తులున్నాయి. అతడికి లండన్‌లో దాదాపు 2,500 కోట్లకుపైగా ఆస్తులున్నట్లు అంచనా. కెన్సింగ్‌టన్ ప్యాలెస్‌లో అతడికి ఖరీదైన అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. 2014 నుంచి లండన్‌లో ఆస్తులు కలిగి ఉన్నాడు. అక్రమ చమురు అమ్మకాల ద్వారా ఇదంతా సంపాదించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఇటీవలి పరిణామాల నేపథ్యంలో లండన్‌లోని అతడి ఆస్తులపై ఇజ్రాయెల్, అమెరికా నిఘా ఉంచినట్లు తెలుస్తోంది. అతడి ఆస్తులకు భద్రతాపరమైన ముప్పు ఉందని నిపుణులు అంచనావేస్తున్నారు. మరోవైపు మొజ్తాబా ఎంపికను అమెరికా, ఇజ్రాయెల్ అంగీకరించడం లేదు. కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకునేముందు తమ అనుమతి తీసుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. అలాగే కొత్త లీడర్ ఎవరైనా సరే అంతం చేస్తామని ఇజ్రాయెల్ ఇదివరకే ప్రకటించింది.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు

(మొదటి తరువాయి)

చూపుతాయని తెలిపారు. అలాగే అక్కడి సంక్షోభం చమురు ధరల పెరుగుదలకు దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. "పశ్చిమాసియా సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది. స్టాక్ మార్కెట్లలో ఏం జరుగుతుందో మీరు చూశారు. ప్రధాని మోదీ అమెరికా ట్రేడ్ డీల్‌పై సంతకం చేశారు. దీంతో దేశం దెబ్బ తినబోతోంది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చించడంలో వారికి ఏ సమస్య ఉంది? ఆ తర్వాత మనం ఇతర అంశాలపై చర్చ జరపవచ్చు. పశ్చిమాసియా మన దేశానికి ముఖ్యం కాదా? ఇంధన ధరలు, ఆర్థిక విధ్వంసం మనకు ముఖ్యమైన చర్చనీయాంశాలు కావా? అవే మనకు ప్రజా సమస్యలు" అని రాహుల్ గాంధీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తాము ముఖ్యమైనదిగా భావిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకే ఆ అంశంపై చర్చను కోరుతున్నామని అన్నారు. "కానీ కేంద్ర సర్కార్ పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చ జరిపేందుకు ఇష్టపడడం లేదు. ఎందుకంటే ఆ అంశంపై చర్చ జరిపితే ఇతర విషయాలు బయటకు వస్తాయి. ప్రధాని మోదీ వైఖరి బయటపడుతుంది. మోదీ ఎలా రాజీ పడ్డారు? ఆయనను ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? వంటి విషయాలు తెలుస్తాయి. అందుకే పార్లమెంట్‌లో పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు కేంద్రం ఇష్టపడడం లేదు. చర్చకు డిమాండ్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ నుంచి ఎలా పారిపోయారో మీరు చూశారు. ఒకవేళ పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరిగితే ప్రధాని మోదీ పార్లమెంట్‌కు రాలేరు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే వీబీ జీ రామ్ జీ అమలు నేపథ్యంలో కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ మండిపడింది. ఈ పథకం వివరాలు ఇంకా రూపొందుతున్నాయని, ఇది మోదీ ప్రభుత్వ వేగవంతమైన విధానానికి సరైన ఉదాహరణ అని పేర్కొంది. 'మొదట ప్రకటించండి, తరువాత ఆలోచించండి' అనే విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "2025 డిసెంబరులో కేవలం రెండు రోజుల్లోనే మోదీ ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభలో ఎంజీనరేగా రద్దును బుల్డోజ్ చేసింది. రాష్ట్రాలతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదు. సంబంధిత స్టాండింగ్ కమిటీ ద్వారా ఎటువంటి పరిశీలన జరగలేదు. 2026 ఏప్రిల్ 1నుంచి కొత్త చట్టం అమలు కానుంది. దీని అమలుకు ముందుగా జరగాల్సిన సంప్రదింపులు ఇప్పుడు జరుగుతున్నాయి. వివరాలు ఇంకా రూపొందుతున్నాయి" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. కాగా, పశ్చిమాసియా ఘర్షణల వేళ రాజ్యసభలో సోమవారం కీలక ప్రకటన చేశారు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్. పశ్చిమాసియాలోని పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. వాటిపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్ష జరుపుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులకు చర్చలు, దౌత్యపరమైన చర్యలే పరిష్కారమని అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియా ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతపై తమ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. భారత వినియోగదారులపై భారం పడకుండా, చమురు లభ్యత, ధరలను నియంత్రించేందుకు దౌత్య పరంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. అలాగే పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను వెనక్కి రప్పించేందుకు భారత్ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న సుమారు కోటి మంది భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టినట్టు వివరించారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభం పార్లమెంట్ ఉభయ సభలను సోమవారం కుదిపేసింది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు రాజ్యసభ, లోక్‌సభలో నిరసనలు చేపట్టాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయని బీజేపీ ఎంపీలు ఆరోపించారు.

## శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

(మొదటి తరువాయి)

ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు.

## ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు

(మొదటి తరువాయి)

ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ మరియు ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.
సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్ను విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ÷శిటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు. ÷-రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ÷ఖనోమ్ వ్యాలీ ప్రాంతంలోని పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడి పరిశ్రమలకు అవసరమైన కోర్సులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ÷ద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.

# కోళ్ల ఫామ్ నిర్మాణం ఆపకపోతే సమరం తప్పదు

- పోతునూరు గ్రామానికి సమీపంలో 12 ఎకరాల్లో పౌల్ట్రీ ఫామ్ నిర్మాణం
- దుర్గంధం, కాలుష్యంతో గ్రామ ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయన్న భయం
- నిర్మాణ పనులు వెంటనే నిలిపివేయాలని ఎంపీడీవోకు గ్రామస్తుల వినతి పత్రం
- పౌల్ట్రీ చుట్టూ గ్రామస్తుల ప్లాట్లు, ఇప్పటికే ఇళ్లు నిర్మించి నివాసం
- రెండు నుండి మూడు లక్షల కోళ్ల పెంపకంతో సమస్యలు మరింత పెరుగుతాయన్న ఆందోళన
- పౌల్ట్రీకి ఇచ్చిన అనుమతులు నిబంధనల ప్రకారమా? అని గ్రామస్తుల ప్రశ్న
- నిర్మాణం ఆపకపోతే జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమని హెచ్చరించిన సర్పంచ్ పెండ్యాల సంతోష్




**పెద్దవూర, మార్చి 9 (నేటి దర్శిని):** పెద్దవూర మండలం పోతునూరు గ్రామంలో కోళ్ల పౌల్ట్రీ ఫామ్ నిర్మాణంపై గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి సమీపంలో 12 ఎకరాల భూమిలో వ్యాపారవేత్త గడ్డం వెంకట్ రెడ్డి చేపట్టిన కోళ్ల ఫామ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మండల ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి సమీపంలో పౌల్ట్రీ ఫామ్ నిర్మిస్తే దుర్గంధపూరిత వాసన వ్యాపించి గ్రామం మొత్తం



కలుషితమై ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఫామ్‌లో రెండు నుండి మూడు లక్షల కోళ్లను పెంచే అవకాశం ఉందని, దీంతో పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పౌల్ట్రీ ఫామ్ చుట్టూ ఇప్పటికే గ్రామస్తుల ప్లాట్లు ఉండటంతో పాటు కొంతమంది ఇళ్లు నిర్మించుకొని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని తెలిపారు. ముఖ్యంగా గ్రామ చివరలో బడుగు బలహీన వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, వారి ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంపై పోతునూరు గ్రామ సర్పంచ్ పెండ్యాల సంతోష్ మాట్లాడుతూ, గ్రామానికి సమీపంలో కోళ్ల ఫామ్ నిర్మాణం చేయడం వల్ల ప్రజలకు నష్టం కలిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నిర్మాణ పనులను వెంటనే ఆపకపోతే గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. పౌల్ట్రీ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు నిబంధనల ప్రకారమా లేదా అన్న విషయాన్ని అధికారులు పరిశీలించి, అవసరమైతే వెంటనే రద్దు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంపీడీవో, ఎమ్మార్వోలకు కూడా వినతి పత్రాలు అందజేస్తామని గ్రామస్తులు తెలిపారు.

# యాసంగి రైతు భరోసా ఏది సారు? ఏరువాక వచ్చాక వేస్తారా..!

- యాసంగి పంట కంకి దశలోకి & రైతు భరోసా ఇంకా అందని ద్రాక్ష
- ఎకరానికి రూ.12 వేల హామీడ రైతులకు మాత్రం ఎదురుచూపులు
- యూరియా కోసం రైతుల పరుగులు  దుకాణాల వద్ద పొడవైన క్యూలు
- నాసిరకం విత్తనాలు, పురుగుమందులతో రైతులకు నష్టం
- డిజిటల్ భూ సర్వేలు & పెట్టుబడి సాయం ఆలస్యానికి కారణమా?
- పీఎం కిసాన్ నిధులపై కూడా రైతుల్లో సందేహాలు
- పంటల ఖర్చులు పెరిగి అప్పుల్లో కూరుకుపోతున్న రైతులు
- పథకాలు ఎక్కువడ రైతులకు అందే లబ్ధి తక్కువ
- రైతుల ఆవేదన: పెట్టుబడి సాయం లేక సాగు కష్టాలు





**హైదరాబాద్ / ప్రతినిధి, మార్చి9:** తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంటలు కంకి దశకు చేరుకున్నా రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, హామీలు కాగితం మీదే మిగిలిపోయాయని రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైతులు ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం భారీగా అప్పులు చేసి సాగు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి రావాల్సిన పెట్టుబడి సాయం ఆలస్యం కావడం వల్ల ఆర్థిక ఇబ్బందులు మరింత పెరిగాయని అంటున్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ అవుతుండేవి అని రైతులు గుర్తు చేస్తున్నారు. ఇప్పుడు మాత్రం రైతు భరోసా విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల రైతుల్లో ఆందోళన నెలకొంది. ఇక యూరియా ఎరువుల కొరత కూడా రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ఫర్టిలైజర్ దుకాణాల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు చెబుతున్నారు. కొన్నిచోట్ల షాపులకు వచ్చిన ఎరువుల




బస్తాలు క్షణాల్లో అయిపోతున్నాయని అంటున్నారు. ఇదే సమయంలో మార్కెట్‌లో నాసిరకం విత్తనాలు, పురుగుమందులు కూడా రైతులకు నష్టాన్ని మిగులుస్తున్నాయని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. పంటలకు తెగుళ్లు ఎక్కువగా రావడం, మందులు ప్రభావం చూపకపోవడం వల్ల రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ భూ సర్వేలు, భూ రికార్డుల సరిదిద్దే ప్రక్రియలు రైతు భరోసా చెల్లింపుల ఆలస్యానికి కారణమని కొందరు అధికారులు చెబుతున్నప్పటికీ రైతులు మాత్రం త్వరగా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ నిధులు కూడా సమయానికి పడతాయా లేదా అన్న అనుమానం రైతుల్లో నెలకొంది. రైతులకు పెట్టుబడి సాయం, ఎరువులు, పంటలకు సరైన ధర లభించకపోతే వచ్చే ఎన్నికల్లో రాజకీయ నాయకులకు గట్టి పాఠం చెబుతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

## మూడో వార్డు కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపిన అనుముల వినయ్ కుమార్




**అనుముల, మార్చి09 (నేటి దర్శిని):** హాలియా మునిసిపాలిటీ మూడవ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన పెద్దలు కాంగ్రెస్ పార్టీ అనుముల మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన అనుముల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుముల వినయ్ కుమార్.

## ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు, మార్చి 9 (నేటి దర్శిని):** నిడమనూరు మండలం ముప్పారం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు ప్రవేశోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలంపల్లి నాగరాజు, సువర్ణ దంపతుల కొత్త ఇంటి ప్రారంభోత్సవానికి నిడమనూరు మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలలు నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించినందుకు వారి కష్టసుఖాలు తెలుసుకుని అవసరమైన సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలహాదారుడు ఆలంపల్లి కృష్ణ, ఉప సర్పంచ్ గణపురం కొండలు, ముంగి శివ, మారయ్య, చిన్న వీరయ్య, మేరెడ్డి వెంకటరమణ, నర్సింగ్, విజయ్ కుమార్, ఆలంపల్లి మైసయ్య, గంగాధర్, భాస్కర్, నారాయణ, ఆలంపల్లి నరేష్, మునగసి లింగయ్య, రాజయ్య, ఆదిముల కొండలు, కంచి శ్రీనివాస్, లక్ష్మయ్య, కంచి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

## 5కె రన్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి






**హాలియా,మార్చి09 (నేటి దర్శిని):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా హాలియా మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్ కార్యక్రమంలో చైర్మన్ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ కౌన్సిలర్లు నకేరేకంటి అన్నపూర్ణ సైదులు కడమంచి ప్రమీల శ్రీను, చిట్టిప్రోలు లు శ్రీదేవి కరుణాసాగర్ బొంగరాల యేసు రాజు మహమ్మద్ గౌహర్ జబీన్ మజహార్ చెరుకుపల్లి ముత్యాలు పిల్లి చంద్రకళ ఆంజనేయులు దేపావత్ ప్రసాద్ నాయక్, ఎడవెల్లి మేరి రంజిత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుకుడాల ఆంజనేయులు, గడ్డం రమణయ్య, కాతోజు ఎల్లయ్య చారి, గౌస్, వసంత్ కుమార్, సునీల్.రమేష్, శోభన్,ఉదయ్. మున్సిపల్ అధికారులు,సిబ్బంది, స్కూల్ పిల్లలు యువకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# పీపీఎఫ్ పథకంపై అవగాహన పెంపు అవసరం

- మోసపూరిత లింకులపై అప్రమత్తంగా ఉండాలి



**చింతపల్లి, మార్చి 9 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో కొండమల్లేపల్లి ఆర్థిక అక్షరాస్యత అవగాహన కేంద్రం ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం కౌన్సిలర్ సిహెచ్ అంకులమ్మ మాట్లాడుతూ యువతకు విద్యా రుణాలు, బ్యాంకింగ్ సేవలపై అవగాహన కలిగి ఉండడం అవసరమని తెలిపారు. మొబైల్ ఫోన్లకు వచ్చే అనుమానాస్పద లింకుల ద్వారా సైబర్ మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఎలాంటి లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీలు లేదా వ్యక్తిగత వివరాలను అపరిచితులకు తెలియజేయకూడదని సూచించారు. అలాగే ఎస్బీఐ ఇన్సూరెన్స్ పథకాలపై వివరించి ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల పొదుపు అలవాటును పెంపొందించి భవిష్యత్ ఆర్థిక భద్రతను కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) పథకంపై ప్రజల్లో అవగాహన పెంపు అవసరమని పేర్కొన్నారు. 1968లో ప్రారంభమైన ఈ పథకం ప్రస్తుతం దేశవ్యాప్తంగా మంచి స్పందన పొందుతోందన్నారు. ఈ పథకంలో ఎవరైనా భారత పౌరులు ఖాతా ప్రారంభించుకోవచ్చని తెలిపారు. సంవత్సరానికి కనీసం రూ.500 నుంచి గరిష్ఠంగా రూ.1,50,000 వరకు డిపాజిట్ చేయవచ్చని చెప్పారు. ప్రస్తుతం ఈ ఖాతాకు సుమారు 7.1 శాతం వడ్డీ లభిస్తోందన్నారు. ఖాతా వ్యవధి 15 సంవత్సరాలు ఉండగా అవసరమైతే తర్వాత కూడా పొడిగించుకునే అవకాశం ఉందని వివరించారు. పీపీఎఫ్ ఖాతాలను బ్యాంకులు మరియు తపాలా కార్యాలయాల్లో ప్రారంభించుకోవచ్చని తెలిపారు. ఖాతాలో జమ చేసిన మొత్తానికి ఆదాయపన్ను మినహాయింపులు లభిస్తాయని, కాలపరిమితి పూర్తయ్యే సమయానికి వడ్డీతో కూడిన మొత్తం అందుతుందని చెప్పారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబం పీపీఎఫ్ పథకంలో చేరి పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిక్కొండ సాయిరాం చిక్కొండ పెద్దిరాజు జంతుక నరసింహ కురుమేటి తరుణ్ సీత పవన్ కళ్యాణ్ నాదిరి సత్యనారాయణ గోరటి జంగయ్య అనంతుల వంశీ జడ శ్రీనివాస్ గ్రామ యూత్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# చలో హైదరాబాద్

- టి.ఎస్.పి.డి.సి.ఎల్.సెక్రటేరియట్ ఆఫీస్ ముందు మహాధర్నా
- ఐ.ఎన్.టి.యు.సి-327 యూనియన్ జడ్చర్ల డివిజన్ ఆర్గనైజి 0గ్ సెక్రెటరీ మద్ది నరసింహారెడ్డి



**మిడ్జిల్,మార్చి09, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర పరిధిలోని పనిచేస్తున్న సుమారు 23 వేల మంది ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్సీబీ రూల్స్ వర్తింప చేయాలి విద్యా అర్హతలు బట్టి కన్వర్షన్ చేయాలి అన్ మ్యాన్ కార్మికులను స్పాట్ బిల్లర్ కార్మికులను కార్మికులు పీస్ రేటు కార్మికులఅందర్నీ రెగ్యులర్ చేయాలని ఏ శాఖలోనైనా ఒకే సంస్థ ఒకే రూల్స్ ఉంటది కానీ మన విద్యుత్ శాఖలో మాత్రం చట్టానికి విరుద్ధంగా రెండు రూల్స్ ప్రైవేటు సెక్టార్ లో ఉన్నటువంటి 1947 బ్రిటిష్ కాలం నాటి చట్టం స్టాండింగ్ ఆర్డర్ అమలు చేసి సుమారు 8 సంవత్సరాలు గడుస్తున్నది 2019 లో సంస్థలో జాయిన్ అయినటువంటి బ్యాచ్ జేఎల్ఎం లకు ాజూంవఎ వర్తింపచేసి ఎలాంటి జీవో ఇంప్లిమెంటేషన్ లేకుండా ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది ఆర్టిజన్ కార్మికులు సుమారు 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి మాత్రం సపరేట్ గా స్టాండింగ్ ఆర్డర్స్ రూల్ పెట్టి కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తు ఎలాంటి ప్రమోషన్స్ ఇవ్వకుండా గ్రాడ్యువిటీ గాని పే లీవ్స్ తెలంగాణ ఇంక్రిమెంటు 24 గంటల ఇంక్రిమెంట్ గాని అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురవుతూ, చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా నష్టపోతున్నారు కావున విద్యుత్ సంస్థ లొ పనిచేస్తున్న కార్మికులందర్నీ రెగ్యులర్ చేసి ఒకే సంస్థలో ఒకే రూల్ అప్సెబ్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నోసార్లు యాజమాన్యానికి మరియు ప్రభుత్వానికి నోటీస్ ఇవ్వడం జరిగింది,అయినా కానీ ఇప్పటివరకు యాజమాన్యం ప్రభుత్వశీ స్పందించడం లేదు కావున ఎస్పీడీసీఎల్ ఆఫీస్ సెక్రటేరియట్ హైదరాబాదు నందు మహా ధర్నా నిర్వహించుటకు విద్యుత్ శాఖలో ఉన్నటువంటి 10ట్రేడ్ యూనియన్ సంఘాలలో ఉన్న ఆర్టిజన్ కార్మికులు అందరూ కలిసి టీవీఏఈ జెఎసి గా ఏర్పడి కార్మికుల సమస్యల మీద పోరాడాలని నిర్ణయించడం జరిగింది అందులో భాగంగా ఈరోజున నా ఎస్పీడీసీఎల్ ఆఫీసు ముందు హైదరాబాద్ లో మహాధర్నా కు పిలుపునివ్వడం జరిగింది అప్పటికి యాజమాన్యం మరియు ప్రభుత్వం స్పందించని ఎడల అదే రోజు మన సమస్యల పైన సమ్మె నోటీసు కూడా ఇవ్వడానికి సిద్ధం కావున కార్మికులందరూ పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది..

# వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి వడ్డెర సంఘం వినతి



**నిడమనూరు, మార్చి09 (నేటి దర్శిని):** వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కుల అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఆయిలు మల్లు ఆదేశాల మేరకు సోమవారం హాలియా క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి తమ డిమాండ్లను వివరించారు.రాబోయే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వడ్డెర కులానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే అసెంబ్లీ ముట్టడి చేపడతామని సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రూపని రాములు, నాగార్జునసాగర్ నియోజకవర్గ వడ్డెర సంఘం అధ్యక్షుడు గండికోట గోపీచంద్, నిడమనూరు మండల అధ్యక్షుడు గోగుల వెంకన్న, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర సంఘం కమిటీ సభ్యులు కొరదల మహేష్, గుంజ అంకారావు, తన్నీరు పుల్లయ్య, గుంజ వెంకన్న, కొమ్మరాజుల వెంకటరావు, ఓర్సు రాంబాబు, వన్నెపు రాజశేఖర్, కొవిరి లింగయ్య, వీర్ల అంజమ్మ, కుంచం రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి: సిపిఎం నాయకుడు పోలే సత్యనారాయణ



**నల్గొండ, మార్చి09 (నేటి దర్శిని):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పార్టీ మండల నాయకుడు పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ మండలం అప్పాజీపేట గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను రూ.60 పెంచడం, కమర్షియల్ సిలిండర్ ధరను రూ.115 పెంచడం పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై మరింత భారం మోపిందని విమర్శించారు. ఈ ధరల పెంపు వల్ల పేద ప్రజలు కుటుంబాలను నడపలేని స్థితిలోకి నెట్టివేయబడుతున్నారని పేర్కొన్నారు. కాబట్టి వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తవిటి కృష్ణయ్య, వార్డు సభ్యులు కట్ట వెంకటేశ్వర్లు, పోలే యాదమ్మ, కల్లూరి విజయ, నందిపాటి సరిత, మురళి దోషాలు, తేజశ్రీ, పారిజాత, పార్వతమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి దేవాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరించిన జబర్దస్త్ రచ్చ రవి



**ఉమ్మడి వరంగల్, మార్చి 9 ( నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో జబర్దస్త్ హాస్య నటుడు రచ్చ రవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవి రచించిన నీ రుణము తీరేది ఎట్ల...? పుస్తకాన్ని అమ్మవారి సమక్షంలో ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు రవికి అమ్మవారి శేష వస్త్రాలు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు, ధర్మకర్తలు వీరన్న, మోత్కూరు మయూరి, రామేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతల రవి కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ గోపాల్ సేవా సమితి సభ్యులు

- కృష్ణ గోపాల్ సేవా సమితి తరపున శాలువాతో సత్కారం



**హైదరాబాద్, మార్చి09 (నేటి దర్శిని):** వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు చింతల రవి కుమార్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణ గోపాల్ సేవా సమితి తరపున సమితి ప్రతినిధులు కలిసి ఆయనకు హృదయపూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమితి తరపున జ్ఞాపిక మరియు శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఈసీ సభ్యుడు సతీష్ యాదవ్ పాల్గొన్నారు. చింతల రవి కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాల గురించి తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమాల్లో చింతల రవి కుమార్ మరింత ముందుండి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## భవాని రామలింగేశ్వర స్వామి రథోత్సవానికి విచేయనున్న ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి మార్చి 9 నేటి దర్శిని ప్రతినిధి :** చింతపల్లి మండలం తీదేడు గ్రామ లోనీ శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించనున్న రథోత్సవ మహోత్సవానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ విచేయనున్నారని తీదేడు గ్రామ మాజీ సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యేకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. రథోత్సవ మహోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామ ప్రజలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈ పుణ్య సందర్భంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని విజ్ఞప్తి చేశారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్



**పెద్దవూర, మార్చి09 (నేటి దర్శిని):**
పెద్దవూర మండల చింతపల్లి గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా శాంక్షన్ అయిన 20 లక్షల రూపాయల సిసి రోడ్ల నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్, వార్డ్ మెంబర్లు కట్టబోయిన నరేష్, ఆడెపు సైదులు,బాలు కమ్మి నాయకులు జటావత్ పంతు నాయక్, రమేష్ ,చిన్న పాక రమేష్ ,గొర్ల మహేష్ యాదవ్,చందు,జైహింద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో టిప్పర్ దగ్ధం



**చండూరు, మార్చి 9 (నేటి దర్శిని):**
చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో విద్యుత్ ఘాతంతో టిప్పర్ దగ్ధమైన ఘటన సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బంగారిగడ్డ నుండి నాంపల్లి వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా టిప్పర్లు మట్టి తరలిస్తున్నాయి. ఈ క్రమంలో గ్రామ శివారులో మట్టి అన్‌లోడ్ చేస్తున్న సమయంలో డ్రైవర్ ట్రాలీని కిందకు దింపకుండానే పైన ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్‌ను గమనించకుండా టిప్పర్‌ను ముందుకు తీసుకెళ్లాడు. దీంతో టిప్పర్ విద్యుత్ వైర్‌కు తగిలి కరెంట్ షాక్ తగిలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. కొద్ది సేపట్లోనే టిప్పర్ పూర్తిగా మంటల్లో కాలిపోయింది.
కరెంట్ షాక్‌తో గాయపడిన డ్రైవర్ వెంటనే వాహనం నుండి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నాడు. అయితే అతనికి కాళ్లు, కడుపు భాగంలో తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు అత్యవసర చికిత్స కోసం నల్లగొండలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనతో గ్రామంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 5వ రోజు విజయవంతం



**చండూర్,మార్చి09 (నేటి దర్శిని):**
ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చండూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సోమవారం ఐదవ రోజు రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని ప్రజల్లో ఆరోగ్య చైతన్యం, శారీరక దారుఢ్యంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మల్లేశం సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ్, కౌన్సిలర్లు, పీహెచ్‌సీ సిబ్బంది, ఎమ్మార్వో, ఎండిఓ, కార్యాలయ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, యువకులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. పట్టణ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల ఆరోగ్యం, శారీరక ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు పేర్కొన్నారు.

# 5 కే రన్ ర్యాలీని ప్రారంభించిన నగర మేయర్ కలెక్టర్లు



**ఉమ్మడి వరంగల్, మార్చి09 (నేటి దర్శిని బ్యూరో):**
ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశంతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ఉదయం జి డబ్ల్యూ ఎం సి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కే రన్ ర్యాలీని నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద , చాహత్ బాజ్ పాయ్ ప్రారంభించారు. వరంగల్ పోచం మైదాన్ జంక్షన్ నుంచి హనుమకొండ వేయి స్తంభాల గుడి వరకు కార్పొరేటర్లు అధికారులు తో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రజాపాలనప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





**రంగారెడ్డి, మార్చి09 (నేటి దర్శిని):**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను వేగవంతంగా కొనసాగిస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.
సోమవారం జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శంషాబాద్‌లోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌తో పాటు బస్తీ దవాఖానను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందులు, నిర్వహిస్తున్న రక్తపరీక్షల వివరాలను డాక్టర్లు మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే దవాఖానకు వచ్చిన రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. పరీక్షల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా



నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో 99 రోజుల పాటు కార్యాచరణ చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని అన్నారు. ప్రత్యేకంగా పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని సూచించారు.
ప్రతి శాఖ అధికారులు తమ పరిధిలోని పనులపై ప్రణాళికలు రూపొందించి దశల వారీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు కావాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.
అవసరమైన చోట మరమ్మత్తులు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. రోజువారీగా సేకరించే తడి, పొడి చెత్తను వేరు చేసి సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ద్వారా సమస్యల పరిష్కారం





- **రెవెన్యూ శాఖకు 19, ఇతర శాఖలకు 80 దరఖాస్తులు**
- **అధికారులు తక్షణమే స్పందించాలని అదనపు కలెక్టర్ ఆదేశం**

**జిల్లా కేంద్రం, మార్చి09 (నేటి దర్శిని):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ వినతిపత్రాలను సమర్పించారు. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని తెలిపారు. ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు వెంటనే పరిశీలించి తక్షణమే పరిష్కరించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 19 దరఖాస్తులు, ఇతర శాఖలకు 80 దరఖాస్తులు అందగా మొత్తం 99 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆర్థిక ఊరట

- **రూ.2 లక్షల ఎల్.ఓ.సీ అందజేసిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి**

**చంపాపేట, మార్చి09 (నేటి దర్శిని):**
పేద ప్రజలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతోందని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి తెలిపారు. చంపాపేట డివిజన్ పరిధిలోని పవన్‌పురి కాలనీలో నివసిస్తున్న దివ్యశ్రీ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుండగా, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఆపరేషన్‌కు అవసరమైన ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా, ప్రభుత్వం నుంచి రూ.2,00,000ల ఎల్.ఓ.సీ మంజూరైంది. ఈ మేరకు బాధిత కుటుంబానికి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నాణ్యమైన ఆధునాతన వైద్య సేవలను పొందేందుకు ఈ పథకం పేదలకు ఒక వరంలాంటిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ భారాస నాయకులు గండికోట శ్రీనాద్, మణి, యశ్వంత్, శివ, సాయి, తరుణ్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# భౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు






● మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు, మహిళా ఉద్యోగులకు సన్మానం

**దుండిగల్, మార్చి09 (నేటి దర్శిని):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని భౌరంపేట్ ప్రభుత్వ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి శ్వేత దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులు మరియు గ్రామంలో ప్రభుత్వ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మహిళల సేవలను కొనియాడుతూ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవం అనేది కేవలం ఒకరోజు జరుపుకునే వేడుక మాత్రమే కాదని, మహిళలను ప్రతి రోజు గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సృష్టికి మూలం స్త్రీ అని, మహిళల భాగస్వామ్యం లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు. సమాజంలోని అన్ని రంగాల్లో మహిళలు మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. అలాగే త్వరలో నిర్వహించనున్న పదవ తరగతి బోర్డు పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు, విద్యార్థినులకు తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రభావతి, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో హయత్‌నగర్ డివిజన్ సమస్యలపై గళమెత్తిన కళ్లెం నవజీవన్ రెడ్డి

● చెరువు శుభ్రత, రహదారి మరమ్మత్తులు, పార్క్ స్థలాల రక్షణ, పారిశుధ్యంపై అధికారులకు విజ్ఞప్తి





**హయత్ నగర్, మార్చి09 (నేటి దర్శిని):** హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని డివిజన్‌లోని పలు ముఖ్యమైన ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. ముఖ్యంగా హయత్‌నగర్‌లోని కుమ్మరి కుంట చెరువు పూర్తిగా గుర్రపుడెక్కతో నిండి తీవ్ర దుర్వాసన వస్తోందని తెలిపారు. దీంతో పరిసర కాలనీల్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. చెరువును తక్షణమే శుభ్రపరిచి దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు.అలాగే హయత్‌నగర్--ఇంజాపూర్ రోడ్‌లో జైస్వాల్ ఫర్నిచర్ సమీపంలో గత వర్షాకాలంలో దెబ్బతిన్న రహదారి ఇప్పటివరకు మరమ్మత్తులు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ మార్గం విజయవాడ జాతీయ రహదారి మరియు నాగార్జునసాగర్ జాతీయ రహదారిని కలిపే కీలక రహదారి కావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వెంటనే బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు. హయత్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో ఉన్న పార్క్ స్థలాలు రక్షణ లేక ఆక్రమణలకు గురవుతున్నాయని తెలిపారు. అందువల్ల పార్క్ స్థలాలకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా డివిజన్‌లోని పలు కాలనీల్లో పారిశుధ్య పరిస్థితులు సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, చెత్తను సమయానికి తొలగిస్తూ శుభ్రత చర్యలను మరింత మెరుగుపరచాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.పురం తాజా మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, మన్సూరాబాద్ తాజా మాజీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, కొత్తపేట్ తాజా మాజీ కార్పొరేటర్ పవన్, చైతన్యపురి తాజా మాజీ కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా, గడ్డిఅన్నారం తాజా మాజీ కార్పొరేటర్ ప్రేమ మహేశ్వర్ రెడ్డి, నాగోల్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమిత్రలకు క్యాడర్ మంజూరుపై కృతజ్ఞత సభ

● ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్






**హైదరాబాద్, మార్చి09 (నేటి దర్శిని):** రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ పరిధిలో గత 18 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రలకు క్యాడర్ స్ట్రెంత్ మంజూరు చేస్తూ ప్రభుత్వం జి.ఓ విడుదల చేసిన సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సమావేశంలో యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఆరోగ్యమిత్రలందరినీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా వైద్య రంగంలో సేవలందిస్తున్న ఆరోగ్యమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడు భూపాల్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్రలు గత కొన్నేళ్లుగా శ్రమ దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇక ఆలస్యం చేయకుండా వారందరినీ ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించి తగిన హక్కులు కల్పించాలని కోరారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడిన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు మహిళలు ధైర్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాగుతున్న పోరాట ఫలితంగా క్యాడర్ మంజూరు నిర్ణయం తీసుకున్నందుకు మంత్రి దామోదర రాజనర్సింహకు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓ పి. ఉదయ్ కుమార్ (ఐఏఎస్)కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం. కుమార్, ఉపాధ్యక్షుడు సుమన్, రాష్ట్ర కమిటీ సభ్యులు కిషోర్, రవీందర్, హైదరాబాద్ అధ్యక్షుడు రాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రత్నం, నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు యూసఫ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్, జనరల్ సెక్రెటరీ నగేష్, ఈశ్వరి బాయ్, స్వప్నతో పాటు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన ఆరోగ్యశ్రీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆటో నగర్ డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోరుతూ మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం

● పాత జడ్.పీ రోడ్ పునరుద్ధరణకు అనుమతులు ఇవ్వాలి: యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి



**మన్సూరాబాద్, మార్చి09 (నేటి దర్శిని):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటో నగర్ డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి దేవాదాయ, ధర్మాదాయ మరియు అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖకి వినతి పత్రం సమర్పించారు. సోమవారం ఆటో నగర్ ప్రాంతంలోని జాతీయ హరిణి వనస్థలి పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించడానికి విచ్చేసిన మంత్రి కొండా సురేఖని కలిసి, ఎల్.బి.నగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు డంపింగ్ యార్డ్ కారణంగా ఎన్నో సంవత్సరాలుగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల ఆరోగ్యం మరియు పరిసరాల పరిరక్షణ దృష్ట్యా ఆటో నగర్ డంపింగ్ యార్డ్‌ను తొలగించి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు. అదేవిధంగా, మన్సూరాబాద్ నుంచి గౌరెల్లి వరకు వెళ్లే పాత పోచంపల్లి జడ్.పీ రోడ్ దుస్థితిలో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ రోడ్ పునరుద్ధరణ కోసం కేంద్ర అటవీ శాఖ అధికారులతో మాట్లాడి అవసరమైన అనుమతులు ఇప్పించి త్వరగా నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జనంపెల్లి విష్ణు వర్ధన్ రెడ్డి, దిండు ప్రవీణ్, యారాల రామ్ రెడ్డి, గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జక్కిడి సత్య తేజ్ రెడ్డి, గణేష్ యాదవ్, సాయి ముదిరాజ్, శివంత్ రెడ్డి, జి.ఎస్. ఠాకూర్, వెంకటేష్ గౌడ్, టోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్య అక్వేరియం పెట్స్ ప్రారంభం



**ఎల్బీనగర్,మార్చి09 (నేటి దర్శిని):** ఎల్బీనగర్ రింగ్ రోడ్డులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా "సత్య అక్వేరియం పెట్స్" దుకాణం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. సురేష్ ముదిరాజ్ నేతృత్వంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలనతో దుకాణాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తమ దుకాణంలో అన్ని రకాల అలంకార చేపలు, వివిధ రకాల అక్వేరియంలు, పెంపుడు జంతువులు, చేపల ఆహారం మరియు వాటి సంరక్షణకు అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేకంగా అక్వేరియంలను తయారు చేసి అందిస్తామని చెప్పారు. ఇళ్లలో, హోటళ్లలో, రెస్టారెంట్లలో మరియు కార్యాలయాలలో ఏర్పాటు చేసుకునేందుకు అనువైన అక్వేరియంలను కూడా రూపొందించి అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అక్వేరియంల నిర్వహణపై ఎలాంటి సందేహాలు ఉన్నా తమను సంప్రదిస్తే సరైన మార్గదర్శనం అందిస్తామని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సురేష్ ముదిరాజ్‌ను 9985890041 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## గేటు తండాలో ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక....



**ఆమనగల్, మార్చి 09(నేటి దర్శిని ప్రతినిధి);** ఆమనగల్ మండలంలో రామ్నుంతల గ్రామపంచాయతీ పరిధిలోని గేటు తండాలో సోమవారం నాడు ప్రజా పాలనబిప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సర్పంచ్ వర్త్యవత్ శ్రీను నాయక్ గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 6 నుండి 15 తారీకు వరకు పరిశుభ్రత పారిశుద్ధ్యం సంస్థల నిర్వహణ రికార్డు నిర్వహణ, మరియు పరిపాలన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా తండాలో వీధుల పరిశుభ్రత, వీధిదీపాలను, మెరుగుపరిచారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్త్యావత్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు ,గ్రామ ముఖ్య నాయకులు ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

- కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు
- సంఘ సేవకుడు బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు బిక్షపతి



**ఇబ్రహీంపట్నం ప్రతినిధి,మార్చి09, (నేటిదర్శిని):**
ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమి నేడు గ్రామంలో జడ్పిహెచ్ఎస్ హై స్కూల్ విద్యార్థులకు పదవ తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా హెచ్ఎం మారోజు సుధాకర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని అదేవిధంగా పాఠశాలకు ఉపాధ్యాయులకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడా 100% రిజల్ట్ తీసుకురావాలని కోరారు నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మన పాఠశాలకు దాత అయినటువంటి బజారు బిక్షపతి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటయ్య, రాజేందర్, బాలశౌరి శ్రీలత, శమ బేగం, సుజాత, బాలమని, వరలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో మహిళా దినోత్సవ సంబరాలు

- ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పత్యనాయక్, వైస్ చైర్మన్ గీతా చారి...




**ఆమనగల్, మార్చి09(నేటి దర్శిని ప్రతినిధి);**
ఆమనగల్ మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ చైర్మన్ పత్యా నాయక్ , వైస్ చైర్మన్ తల్లోజు గీతా చారి గారు ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమనగల్ పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ పారిశుద్ధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించి ప్రశంసించారు. సమాజానికి వారు చేస్తున్న సేవలు ఎంతో గొప్ప వని, మహిళల కృషి సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని చైర్మన్ పత్యా నాయక్,వైస్ చైర్మన్ గీతా చారి గారు పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, మరియు వైస్ చైర్మన్ గారు మున్సిపాలిటీ మహిళా సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ కమిషనర్ శంకర్ నాయక్ , 12వ వార్డు కౌన్సిలర్ నాగిల్ల జగన్, 9 వవార్డ్ కౌన్సిలర్ ఎర్రవోలు మహేష్, మహిళా కౌన్సిలర్లు, ఆంజనేయులు, మున్సిపాలిటీ అధికారులు మరియు ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# చిల్వేర్ గ్రామంలో మహిళా సంఘం భవనం భూమిపూజ

- కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బోల్గం నాగరాజ్ గౌడ్






**మిడ్జిల్, మార్చి09 (నేటి దర్శిని ప్రతినిధి):**
మిడ్జిల్ మండలంలోని చిల్వేర్ గ్రామంలో మహిళా సంఘాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ బోల్గం నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. భూమి పూజ కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు మహిళల ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళల సాధికారతకు, వారి అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎప్పుడూ సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఏ.ఏం.సి. డైరెక్టర్ సత్యం గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, వార్డ్ సభ్యులు మల్లేష్, హుస్సేన్, నాగార్జున, జంగమ్మ, విజయ మరియు జ్యోతి, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

- తోటి స్నేహితులకు సన్మానం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



**మిడ్జిల్, మార్చి 09, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
యూనివర్సిటీ డిగ్రీ క్లాస్ మేట్స్ ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి మహిళా ఆరోగ్యం కాపాడుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని,ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో కేంద్ర ప్రభుత్వం హెచ్పిపివి వ్యాక్సిన్ 15 సంవత్సరాల బాలికలకు సర్వైవికల్ క్యాన్సర్ రాకుండా ప్రైవెంటివ్ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ అవగాహన కల్పించాలని వ్యాక్సిన్ యొక్క అవశ్యకతని వివరించాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పెద్ద ఎత్తున రాణించాలని క్రీడలు, రాజకీయరంగంలో ముందుండాలని, నరేంద్రమోడీ పాలనలో 33 రిజర్వేషన్లను అందిపుచ్చుకొని చట్ట సభలలో ప్రవేశించాలని,వికసిత్ భారత్ లక్ష్యంతో మహిళలు భాగస్వామ్యం కావాలని కోరారు.

# మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రజా ప్రభుత్వం : ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్

- 2.47 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
- విలీన గ్రామాల అభివృద్ధి లక్ష్యం



**ఉమ్మడి వరంగల్, మార్చి 9 (నేటి దర్శిని బ్యూరో):**
గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ, రాంపేట, కుమ్మరిగూడెం, తరాలపల్లి గ్రామాల్లో సుమారు రూ.2 కోట్లు 47 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ సోమవారం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజ్ స్థానిక కాలనీల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుని, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనమైన గ్రామాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని దశలవారీగా రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేసి ప్రజలకు నిజమైన భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలపై ఎల్లప్పుడూ దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు రూ.500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సట్ల సాధనందం గౌడ్, మాజీ పాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్మెట వెంకటరమణ, డివిజన్ మహిళా అధ్యక్షులు నర్మెట కృష్ణవేణి, మాజీ సర్పంచ్ యాదవ్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్, దాడబోయిన రాజు యాదవ్, ఎం.డి. బషీర్, మాతంగి రవి, సాంబయ్య, నక్కల యాదగిరి, రాజా మల్లారెడ్డి, వేణు గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు దాసరి కార్తీక్, కృష్ణ, బస్కె ప్రణయ్ తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి ప్రెస్ క్లబ్ (హెచ్-2843) ఘన వందనం

- సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిది: వేల్పుల విజేత, ఐసీడీసిఎస్ అధికారిణి
- జర్నలిజం రంగంలో మహిళలు ధైర్యంగా ముందుకు రావాలి: టి. సంతోష్ చక్రవర్తి, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు

గృహిణులే ఇంటిని నడిపించే శక్తులు: అంతోటి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు





**ఖమ్మం, మార్చి09 (నేటి దర్శిని):**
ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజేఎఫ్-- హెచ్ 2843) మరియు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజం లోని వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఐసీడీసిఎస్ అధికారిణి వేల్పుల విజేత మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. కుటుంబ బాధ్యతలతో పాటు వృత్తి జీవితంలో కూడా మహిళలు ముందంజలో నిలవడం సమాజానికి ఆదర్శమని అన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే పురుషుల కోసం సహకార ఎంతో అవసరమని అన్నారు. నా భర్త సహకారమే నా ఈ విజయ రహస్యం తన వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ నేను ఈరోజు ఈ స్థాయిలో నిలబడి మీ ముందు మాట్లాడుతున్నాను, అంటే దానికి నా భర్త అందించిన పూర్తి సహకారమే నా విజయానికి కారణమని విజేత భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను చేరుకోవాలంటే భర్తతో వెన్నుదన్నుగా నిలిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ హారిక నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత మాటల్లోనే కాకుండా కార్యరూపంలో కనిపించాలన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సేవలను కొనియాడుతూ, క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తు చేశారు. జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ లు మాట్లాడుతూ జర్నలిజం రంగంలో మహిళా విలేకరులు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గౌరవరపు జగదీష్ ,తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారిణి రమాదేవి, న్యాయవాది శృతి, ఏఎస్ఐ పి లక్ష్మి,విలేకరి నవజీవన ప్రియ, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్రావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి భద్రయ్య, జిల్లెల మహేష్, యాంకర్ నాయిని స్వాతి, యాంకర్ హర్షిక, యాంకర్ రేష్మ, అంతోటి నాగమణి, గౌరవరపు సునీత తదితరులతో పాటు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో విలేకరులు పాల్గొన్నారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవం



**మిడ్జిల్, మార్చి09, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :** చందానగర్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఎస్. విజయ్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళా ఉద్యోగినులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఎస్ఐ సంధ్య గొట్టిపర్తి, మహిళా సిబ్బంది జ్యోతమ్మ, సరస్వతి, నరసమ్మ, స్వప్న, నవనీత, పుష్పలీల, పెంటమ్మ, అరుణ, చైతన్య, జయమ్మ, తులసి, యాదమ్మ ఉన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు ఆంజనేయులు, ఖ్వాజా మొయినుద్దిన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అరుణమ్మపై ఆరోపణలు ఎందుకు ఆత్మకూర్ అభివృద్ధి ఎక్కడ..?

- హామీలు నిలబెట్టుకోలేక కాంగ్రెస్ డ్రామాలు




**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

**మిడ్జిల్, మార్చి09 (నేటి దశని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ఆత్మకూర్ అభివృద్ధి కోసం డీకే అరుణమ్మ ఎప్పుడూ ముందుంటారని, అభివృద్ధిని అడ్డుకునే ప్రసక్తే లేదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఆత్మకూర్ అభివృద్ధి కోసం మంత్రి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి అనవసర ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

# శ్రీవారి సేవలో ఉప్పల

**తిరుపతి, మార్చి09 (నేటి దర్శిని):** తిరుమలలోని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త దర్శించుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని పార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి సతీమణి ఐ వి ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న , పాల్గొన్నారు.



# పలు వార్డుల్లో పారిశుధ్య పనుల పరిశీలన




**(నేటి దర్శిని)/కోరుట్ల మార్చి 9:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భా గంగా హిందూ స్మశాన వాటి కలో జెసిబి మరియు పారి శుద్ధ్య సిబ్బందితో పారిశు ద్ధ్య పనులను మున్సిపల్ చై ర్మన్ మైలారపు లింబాద్రి ప ర్యవేక్షించినారు మరియు వేంపేట్ వెళ్లే రహదారిలో 4, 16 వార్డు లలో మెయిన్ డ్రై నేజ్ పూడికతీత పనులను మున్సిపల్ చైర్మన్ మైలార పు లింబాద్రి ,నోడల్ ఆఫీసర్ శ్రీధర్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ కమిషనర్ హెచ్ఎం స్పం దన ,కౌన్సిలర్స్ బొడ్ల ఆనం ద్, గుడికందుల అజయ్, పందిరి రమేష్, సానిటరీ ఇ న్స్పెక్టర్ రాజ్ కుమార్,ఆర్వో మీర్జా అస్మతుల్లా బేగ్, సి బ్బంది పాల్గొన్నారు

# డాక్టర్ నిర్లక్ష్యానికి బలైన నిండు ప్రాణం








- పెరుమాళ్ ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల ఆందోళన
- జ్వరంతో ఆసుపత్రిలో చేరిన వ్యక్తి మృతి
- హైదరాబాద్‌కు తరలించమన్న కుటుంబ సభ్యుల విజ్ఞప్తి తిరస్కారం
- ఇక్కడే చికిత్స చేస్తామని డాక్టర్ భరోసా
- ఆసుపత్రి ముందు కుటుంబ సభ్యుల నిరసన
- వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**నల్గొండ, మార్చి 9 (నేటి దర్శిని):** నల్గొండ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న ప్రముఖ పెరుమాళ్ ఆసుపత్రిలో వైద్యుడి నిర్లక్ష్యానికి ఒక నిండు ప్రాణం బలైందని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. వివరాల్లోకి వెళితే, నాగయ్య (40) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ ఈ నెల 6వ తేదీన పెరుమాళ్ ఆసుపత్రిలో చేరాడు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్నాడు. అయితే సోమవారం అతని ఆరోగ్య పరిస్థితి మరింత విషమించిందని తెలిసిన కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్‌కు తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరినట్లు తెలిపారు. కానీ ఆసుపత్రి వైద్యులు మాత్రం అవసరం లేదని, ఇక్కడే సరైన చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. హైదరాబాద్‌లో ఇచ్చే చికిత్స కూడా ఇదే విధంగా ఉంటుందని చెప్పి పేషెంట్‌ను తరలించకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇలా చికిత్స కొనసాగుతున్న సమయంలో నాగయ్య పరిస్థితి మరింత దిగజారి చివరకు మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. నాగయ్య ఎలా మృతి చెందాడని డాక్టర్లను ప్రశ్నించగా ఆసుపత్రి సిబ్బంది తమపై దాడికి దిగారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు నిరసనకు దిగారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే నాగయ్య ప్రాణాలు కోల్పోయాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# సామాజిక మార్పుతోనే మహిళా సాధికారత

- ఓసీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ




**(నేటి దర్శిని)/కోరుట్ల మార్చి 9:** సామాజిక మార్పుతోనే మ హిళల్లో సాధికారత వస్తోం దని మెట్ పల్లి సీనియర్ సి విల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం మహి ళా దినోత్సవం సందర్భంగా, సోమవారం మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వ హించిన ప్రత్యేక న్యాయ వి జ్ఞాన సదస్సులో ఆయన పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎ న్ని చట్టాలు ఉన్నప్పటికీ, సా మాజికంగా వచ్చే మార్పులే మహిళలకు సాధికారత తె చ్చిపెడతాయని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు వేస్తున్నప్పటి కి, పనిచేసే చోట వారు కొం త లైంగిక వేధింపుల్ని ఎదు ర్కోవడం దురదృష్టకరం అ న్నారు. వివిధ రంగాల్లో పని చేసే అలాంటి ఉద్యోగినిలు చట్టపరమైన రక్షణ కోసం మండల న్యాయసేవ కేంద్రా ల్ని సంప్రదించవచ్చాన్నారు. పురుషుల్లోనే కాదు, వారిక న్నా మేమేం తక్కువ కాదని మహిళల్లోను మార్పు రావా ల్సిన ఆవశ్యకత ఉందన్నా రు. అనంతరం ఆయన మ హిళా న్యాయవాదులు సి బ్బంది తో కలసి కేక్ కట్ చే సి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జూనియ ర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనం ద్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రా సిక్యూటర్ జి. ప్రణయ్, బా ర్ అసోసియేషన్ ప్రధాన కా ర్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెల శ్రీనివా స్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, మహిళా న్యాయవా దులు మామిడిపల్లి విజయ లక్ష్మి, కాజీపేట స్రవంతి, మె డిచెల్మల సుమలత, మాలే పు సంధ్యా రాణి, లొకిని హ రిచందన, సూపరేంటెండెం ట్ వసంత, కోర్టు సిబ్బంది ఇందిర, విజయలక్ష్మి, భాగ్య లక్ష్మి, మనీషా, సుష్మ, స్వా తి, సరిత, ఈశ్వరమ్మ తది తరులు పాల్గొన్నారు

# సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులను ఆదుకోండి

- ఎన్నికల హామీ అమలు బాధ్యత శ్రీధర్ బాబు, వివేక్ లదే..
- టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి




**(నేటి దర్శిని):గోదావరిఖని: మార్చి 09** సింగరేణి యాజమాన్యం తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి, కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ ఉపాధ్యక్షుడు నూనె కొమురయ్యతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

గడిచిన సంవత్సరం కాలంగా మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వలన వేలాది మంది కార్మికుల పిల్లలు ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతి నెలలో రెండు మెడికల్ బోర్డులు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. కోల్ బెల్ట్ ఏరియాలో అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామిలు తక్షణమే స్పందించి మెడికల్ బోర్డు ఏర్పాటుకు చొరవ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ, ఐఎన్ టి యుసి సంఘాలకు అధికారాన్ని అనుభవించడం మాత్రమే తెలుసు, కార్మిక సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత సంవత్సరం నిర్వహించిన మెడికల్ బోర్డుకు హాజరైన కార్మికులను సర్ఫేస్ విభాగానికి బదిలీ చేసిన వారిని, భూగర్భగంలో చేసే పాత పనిని కొనసాగించాలని ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసి వారికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన బుద్ధ ప్రసాద్ తో చర్చిస్తామని, సిఎండి స్పందన ఆధారంగా భవిష్యత్ పోరాట కార్య క్రమాన్ని రూపొందిస్తామని ఆయన వెల్లడించారు. జాతీయ కార్మిక సంఘాలు, సాజక్ చంద్రబాబు నాయుడుతో కలిసి డిపెండెంట్ ఉద్యోగాలను పోగొట్టారని కెసిఆర్ హయాంలో తిరిగి కారుణ్య నియామకాల పేరిట వారసత్వ ఉద్యోగాలను కల్పించిన విషయాన్ని రాజిరెడ్డి గుర్తు చేశారు. కార్మిక కుటుంబాలకు ఉద్యోగం కల్పించే విషయంలో కోర్టు తలుపు కూడా కడతామని డీజీఎంఎస్ అధికారులను కలుస్తామని ఆయన వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో టీబీజీకేఎస్ రాష్ట్ర నాయకులు అబ్బు శ్రీనివాసరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, భేతి చంద్రయ్య, పల్లె సురేందర్, వాసర్ల జోసెఫ్, జనగామ మల్లేష్, రొడ్డ సంపత్, మాసిడి సాయి చరణ్, వేణు, కే నాగేశ్వరరావు, అనిల్ రెడ్డి, కళాధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, RNI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365